www.prajadarbar.net

31 YEARS

ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 20 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | SUNDAY, 04 MAY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం ..

దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

మరో ఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

అంగోలా అధ్యక్షుడి పర్యటనతో సంయుక్త మీడియా సమావేశం

న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :

మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రధాని తెలిపారు.

మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా చూడాలని సిఎస్ ఆదేశం

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి -టె- లికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ...(మిగతా 4లో)

ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హనుమకొండ, ప్రజాదర్బార్ :

ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

గొర్రెల స్కామ్ నిందితులను వదలం : సీతక్క

మహబూబాబాద్, ప్రజాదర్బార్ :

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తుల పల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి

హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా ...(మిగతా 4లో)

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను

తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది.

42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది

సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

వర్షాలతో కల్లాల్లోనే తడిసిన ధాన్యం

పలుచోట్ల నీట మునిగిన పంటలు

ఖమ్మం, ప్రజాదర్బార్ :

రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే .. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపోవడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సెంటర్లు ఏర్పాటుచేసి కాంటాలు పెట్టేలోపే వాన పడడంతో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలో ఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. సకాలంలో కాంటాలు పెట్టి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. మా ఆరుగాలపు శ్రమ ఫలించింది. పంట చేతికొచ్చింది. తేమ కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టాం. ఒకటి రెండు రోజుల్లో కాంటాలు వేస్తే ఇక ఫలితం చేతికొచ్చినట్లే..' అనుకున్న ...(మిగతా 4లో)

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం

మండిపడ్డ ఎంపి డికె అరుణ

మహబూబ్‌నగర్, ప్రజాదర్బార్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ...(మిగతా 4లో)

ఆకస్మిక తనిఖీ

రవాణా శాఖ అధికారి వంశీధర్

రాజన్న సిరిసిల్ల, ప్రజాదర్బార్ :

శనివారం రోజు ఉదయం 8 గంటల నుండి బోయినపల్లి మండలం కోదురుపాక ఎక్స్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కి సంబందించిన అన్ని బస్సుడిపో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్ మరియు కండక్టర్ లైసెన్సులు తనిఖీ చేశారు ఈ తనిఖీలో డ్రైవర్లకు సెల్ ఫోన్ మాట్లాడకూడదని పక్క ఉన్న ప్రయాణికులతో ముచ్చటించద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. చాలామంది డ్రైవర్లు కండక్టర్లు వారి వారి లైసెన్స్ లను మొబైల్ లో చూపించారు. కండక్టర్ లైసెన్స్ లేని రెండు ఆర్టీసీ బస్సు కండక్టర్లపై కేసు రాయడం జరిగిందని తెలిపారు. పత్రాలు లేని రెండు సరుకురవాణావాహనాలను సీజ్ చేసి బోయిన్పల్లి మండల పోలీస్ స్టేషన్కు తరలించామని తెలిపారు. ఇందులో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య ప్రశాంత్ హెూమ్ గార్డ్ ఎల్లయ్య పాల్గొన్నారు.

స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదానం

దాత ఇచ్చినవారు ఈడిగి సుజాత భర్త కీర్తిశేషులు ఈడికి ఆంజనేయులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే3(ప్రజా ధర్బార్):

గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం అన్నదాతల నుండి దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాతలు :సద్దలోని పల్లి గ్రామానికి చెందిన, నివాసి ఈడికి సుజాత భర్త కీర్తిశేషులు ఈడికి ఆంజనేయులుస్వామివారికిఇచ్చినముక్కుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు పూజారి కృష్ణయ్య, పూజారి పాండురంగ స్వామి,అన్నదాన కమిటీ సభ్యులు,స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.

జాతర ఉత్సవాలకు ఎల్లమ్మ ఆలయం ముస్తాబు

ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు

నిజాంసాగర్ (జుక్కల్) మే 3, ప్రజాదర్బార్:

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామములో ఎల్లమ్మ ఆలయం ఈనెల4 వ తేదీన జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు బంగ్లా ప్రవీన్ కుమార్ శనివారం తెలిపారు.జాతర ఉత్సవాల కోసం ఆలయాన్ని రంగులు వేసి ముస్తాబు చేశామన్నారు. జాతర ఉత్సవాలలో భాగంగా 4వ తేదీ (ఆదివారం) ఎల్లమ్మకు ఓడి బియ్యం పోయడం,5వ తేదీ (సోమవారం) భజన కీర్తనలు, 6వ తేదీ బండ్లు బోనాలు, రాత్రి భాగవతము నిర్వహించడం జరుగుతుందన్నారు.7వ తేదీ కుస్తీ పోటీలు నిర్వహిస్తామన్నారు.అదే రోజు రాత్రి 9 గంటలకు రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కుస్తీ పోటీలలో మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొని కుస్తీ పట్టాలని కోరారు.ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నమని చెప్పారు.జాతర ఉత్సవాలను గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్ ప్రతినిధిమే 2 ప్రజాదర్బార

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న బీద ఆడపడుచుల వివాహానికి సహాయం లక్ష 116. ఇవ్వడం జరుగుతుందని శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

ఆమనగల్లు మండలంలో మండలంలో 13 గ్రామపంచాయతీలుగాను 49 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది ఎమ్మెల్యే ప్రతి ఆడపడుచులకు చెక్కులు అందజేశారు 49 లక్షల 5, 684 ప్రభుత్వం బీదవారి కుటుంబాలకు చేశారని వారి ఆర్థిక పరిస్థితులు అనుగుణంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగినదని అదేవిధంగా ఆమనగల్లు మండలంలో కల్వకుర్తి తాలూకాలో రైతులకు 450 ట్రాన్స్ఫర్లను రైతులకు పంపిణీ చేయడం జరిగినదని గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఒక రైతు కూడా ట్రాన్స్ఫర్ అందజేయలేదని వారు ఆరోపించారు అదేవిధంగా ఇంకా 400 మంది డిడిలు కట్టుకొని ట్రాన్స్ఫర్ల కొరకు వేచి చూస్తున్నారని వారికి కూడా త్వరలో అందజేయడం జరుగుతుందని సభలో రైతులకు కార్యకర్తలకు తెలియజేశారు చిన్న కారు సన్నకారు రైతులకు తాలుకలు 1200 మందికి స్పీకర్లు అందజేయడం జరిగిందని అన్ని రకాలుగా బీద యువతకు జీవనోపాధి స్వయం ఉపాధి కొరకు యువతి యువకులకు రాజీవ్ వికాస్ యోజన పథకం కింద జీవనోపాధికి అందజేయడం జరుగుతుందని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు కార్యకర్తలు కార్యకర్తలకు బీద యువతకు ఈ స్కీమ్ వర్తించేలా చేయాలని కోరారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్ బ్లాక్ కాంగ్రెస్ నరసింహ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎగిరే శెట్టి సత్యం గూడూరు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు విజయ్ గుర్రం కేశవులు శీను మండల మాజీ అధ్యక్షులు మల్లీ రాములు నాయకులు కాలమల్లయ్య మెకానిక్ బాబా రాములు కాలు మల్లయ్య అప్పం శీను మానయ్య య్య మరియు కార్యక్రమం నిర్వహణ ఎమ్మార్వో లలిత ఎంపీడీవో మాధురి కుసుమ కమిషనర్ శంకర్ రెవెన్యూ అధికారులు ఎమ్మార్వై సంపత్ చెన్నకేశవులు వెంకటేశు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2(ప్రజా దర్బార్):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో రైతులు నష్టపో తున్నారని బాసుహనుమంతు నాయుడుఅన్నారు. శుక్రవారం గట్టు మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి వడ్ల కొనుగోలుపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు గన్ని బ్యాగులు లేక ఇబ్బంది పడుతు న్నారని అన్నారు.అలానే మొన్న కురిసిన అకాల వర్షానికి ధాన్యం 50% తడిసి ముద్దయింది అని తెలిపారు.అకాల వర్షాలు,వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి ఉందన్నారు. గతేడాది వానకాలంలో 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని విమర్శించారు. కాంగ్రెస్‌ది రైతు కంటక ప్రభుత్వం అని, రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని, రైతుభరోసా వానకాలంలో ఎగగొట్టి యాసంగిలో మూడు ఎకరాలకే పరిమితం చేసిందని విమర్శించారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న, పంట పొలాలకు ఎకరాకు రూ.20 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్.రాము నాయుడు,శ్రీ రాములు,రాజు నాయుడు, కొళాయి భాస్కర్,కంగారు తిమ్మప్ప,మద్ది లేటి, నరసింహులు, గంగాధర్, గోవర్ధన్,తి మ్మప్ప, అంజి,కామేష్లు తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత

అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున సాయం

కలెక్టర్లు కృతజ్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాలు

రాజన్న సిరిసిల్ల, మే 03, ప్రజాదర్బార్ ప్రతినిది:

అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక చేయూత అందించారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని, తమను ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు. ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్ ... వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

"బీసీ మహిళా శక్తికి శుభారంభం

గాలిగూడలో జ్వలించిన నాయకత్వ దీపం!"

ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో చౌదరిగూడ మండలంలో చారిత్రాత్మక మహిళా కమిటీలు ఏర్పాటు

పోరాడుదాం బీసీ రాజ్యం సాధించేంత వరకు

కొందుర్గు మే 03(ప్రజాదర్బార్):-

చారిత్రాత్మక మలుపు తిరిగింది! చౌదరిగూడ మండల బీసీ సేన మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ప్యాట జయ శ్రీకాంత్ ముచ్చటైన నాయకత్వంలో గాలిగూడ గ్రామంలో మహిళా కమిటీల ఏర్పాటు ఘనంగా జరిగింది. ఇది సామాన్య సమావేశం కాదు %-% ఇది బీసీ మహిళల రాజకీయ చైతన్యం వైపు బలమైన అడుగు, సమాజ మార్పు దిశగా శక్తివంతమైన సంకేతం!

ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య నేతల్లో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువత అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు సదర్ శ్రీను, అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, కన్వీనర్ చెరుకు మమత, ఫరూఖ్ నగర్ అధ్యక్షులు మేకల వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు జలజ, టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు. వీరు అందరూ తమ ప్రసంగాల్లో బీసీ వర్గాల హక్కుల గురించి, మహిళల కీలక పాత్ర గురించి ప్రేరణాత్మకంగా వ్యాఖ్యానించారు. "ఈ హక్కులు ఎవరి కరుణ వల్ల రాలేదు %-% మా రక్తంతో, కష్టంతో, పోరాటంతో సంపాదించుకున్నవి!" అనే నినాదం సభలో ప్రతిధ్వనించింది. "ఇది ప్రారంభం మాత్రమే ప్రతి వాడలో బీసీ మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టే రోజు దూరంలో లేదు. ఈ కమిటీల ద్వారా ప్రజల గుండెల్లోకి బీసీ మహిళా శక్తి ప్రవేశించబోతుంది. ఈ పోరాటం మనకోసం కాదు, మన సంతతుల భవిష్యత్ కోసం!" అని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చౌదరిగూడ మండలం కొత్త శక్తి, కొత్త ఉత్సాహం, కొత్త నాయకత్వాన్ని చూసింది. ఇది ఒక ఉద్యమానికి, ఒక ఉజ్వల భవిష్యత్‌కు బీజం వేసిన ఘట్టంగా నిలిచిపోతుంది.

సంపాదకీయం

మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యాచార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రభుత్వ మద్దతు ధరతోపాటు క్వింటాలకు 500 బోనస్

ఎమ్మెల్యే గండ్ర . సత్యనారాయణ రావు

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 3.

ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి కోతలు లేకుండా రైతులు పండించిన పంటలను ప్రభుత్వ మద్దతు ధరతో సకాలంలో కొనుగోలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. గణపురం మండల కేంద్రంలో శనివారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీవనజ్యోతి గ్రామైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రమును ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాన్యం కొనుగోలుకు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచే వద్దని అన్నారు అంతేకాక రైతులు ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నాణ్యమైన దాన్యమును మాత్రమే తీసుకురావాలని పేర్కొన్నారు. అంతేకాక కొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే లారీలలో సంబంధిత అలర్ట్ చేసిన రైస్ మిల్లులకు పంపించాలని అన్నారు. అంతేగాక రైతులు దళారులకు ధాన్యం విక్రయించి సిస్టం మోసపోవద్దని పేర్కొన్నారు. అంతేగాక సన్న ధాన్యం రైతులకు సీఎం రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్వింటాల్క్ 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరేష్ తాహశీల్దాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, మండల సమైక్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత, ఇన్చార్జి ఏపిఎం

ఇమామ్, సొసైటీ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కురి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నారా గాని దేవేందర్ గౌడ్, జీవనజ్యోతి మహిళా సంఘం అధ్యక్షురాలు ఏ గోళం శ్రీదేవి మహిళా సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఘనపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్, సొసైటీ చైర్మన్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ వైసీపీ అశోక్, మాజి ఆప్షన్ నెంబర్ చోట మియా, నాయకులు దూరపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ ఎస్ఐలకు సన్మానం. జాబ్ మేళా విజయవంతం చేసినందుకు తాసిల్దార్ ఎస్సైలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాతో సన్మానం చేశారు. జాబ్ మేళా కార్యక్రమానికి ఘనపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులను అధిక సంఖ్యలో తీసుకువచ్చేందుకు తాసిల్దార్ సత్యనారాయణ స్వామి ఎస్సై రేఖా అశోక్ లను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు.



పత్రికా స్వేచ్ఛగా
పత్రికా స్వేచ్ఛ సమాజ నీడన
అక్షరాల కెరటాలతో
పయనమైన కలం ..
చీకటి బతుకుల జీవితానా
విగత చింద్రంలో వెలుగులు పంచె
వాక్యమే ఆలంబనగా పత్రిక స్వేచ్ఛా!

ఆటుపోట్ల మధ్యన
అబద్ధం నిజాన్న
దోబూచులాటలో
నలుగుతున్న సామాన్య
జీవుల సంకెళ్లను బంధ విముక్తికి
నిజం పలికే పత్రిక స్వేచ్ఛా !

అర్ధరాత్రి అసత్యాన్ని
సత్యంతో జయించి
ఎదురు నిలుస్తూ
కలం ఆయుధంను చేపట్టి
యుద్ధంతో జయిస్తుంది పత్రికా స్వేచ్ఛా!

విపత్తు, వినాశనంలో
పత్రికా ధైర్యం ప్రజల చెంతన
బాసటగా నిలుస్తూ
సత్యం కోసం ప్రయాణం
పత్రికా జెండా నింగికి నేలకు
వారధిగా పత్రికా స్వేచ్ఛా !
నేడు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలతో

– ఎలగొండ రవి

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.

బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నివాసంలో బాన్సువాడ టౌన్, బాన్సువాడ గ్రామీణ, నసరుల్లాబాద్, బీర్కుర్ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 122 మంది లబ్ధిదారులకు నగదు రూ,1,22,14,152 చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో నసుల్లాబాద్ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, బాన్సువాడ నాయబ్ తహసిల్దార్ గంగా ప్రసాద్, గిర్దవార్ సాయిలు, అశోక్, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుగ్గం శ్యామల, బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, బాన్సువాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి, నసురుల్లాబాద్ చైర్మన్ గంగారాం, నస్రుల్లాబాద్ మాజీ ఎంపీపీ పాల్త్య విట్టల్, మాజీ ఎంపిటిసి కందిమల్లేష్, నాయకులు బానోత్ మోహన్ నాయక్, ఏజాజ్, అంజిరెడ్డి, జంగం గంగాధర్, సుధాకర్ రెడ్డి, గౌస్ పాషా, నెర్రె నర్సింలు, సయ్యద్ జలీల్, అమీన్, మసూద్, ముఖీ%శీ% తదితరులు పాల్గొన్నారు.

తాటి ముంజలు బలే బలే..



వేసవిలో తాటి ముంజలు ఆరోగ్యానికి మేలు

గణపురంలో తాటి ముంజలు రుచిచూసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి మే 3.

తాటి ముంజలు భలే భలే.. వేసవికాలం కావడం ఎండల తీవ్రత చాలా ఉంది. దీంతో తీవ్రంగా ఉక్క పోత ఏర్పడింది. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం గా వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని ఘనపురం మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అప్పటికే ఉదయం 11 గంటలు సమయం అవుతుంది. ఎండ వేడివి ఎక్కువ అయింది. ఈ క్రమంలో ఘన ప్రాణికి చెందిన మండా అశోక్ గౌడు అనే గీత కార్మికుడు ఎమ్మెల్యే కోసం ప్రత్యేకంగా తాటి ముంజలను తీసుకువచ్చారు. తాటి ముంజలు అన్ని విధాలుగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పెద్దలు చెబుతుంటారు. ఈ క్రమంలో తాటి ముంజలను ఎమ్మెల్యే చేతికి ఇవ్వడంతో బలే బలే గా ఉంది అంటూ తిన్నారు. ప్రతి సంవత్సరానికి ఒకసారి తాటి ముంజలను తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉన్న వారంతా ఎమ్మెల్యే తాటి ముంజలను తింటూ ఉంటే ఆశ్చర్యకరంగా చూశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్

చిట్యాల మే 03 (ప్రజాదర్బార్)

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ ఓ డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు పీహెచ్ సి పరిధిలో నీ గుండ్రాంపల్లి సబ్ సెంటర్ పరిధి గ్రామమైన ఏపూర్ లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, పేషెంట్లకు చికిత్స అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకుని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాల రికార్డులను పరిశీలించారు. సామ్/మామ్ పిల్లల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని న్యూట్రిషన్ లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పౌష్టికాహారం తీసుకునేలా తల్లిదండ్రులకు పలు సూచనలు అవగాహనలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్ ఔట్ పేషంట్ ల రికార్డు, మెడిసిన్స్ స్టోర్ రూమ్ లని పరిశీలించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఏఎన్ఎంలు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలపై ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని తెలిపారు. రోజుకు ఆసుపత్రిలో ఎన్ని టెస్టులు చేస్తున్నారని ఎక్కువగా ఏ ఏ టెస్టుల కొరకు పేషెంట్లు వస్తున్నారని, డెలివరీ కేసుల సంఖ్యను పెంచాలని అత్యవసరమైతేనె జిల్లా ఆసుపత్రికి సిఫార్సు చేయాలని సూచించారు.

ఆసుపత్రిలో డెలివరీల సంఖ్యను పెంచాలి

వెలిమినేడు పి హెచ్ సి పరిధిలో ఆకస్మిక తనిఖీలు

డిఎంహెచ్ ఓ వెంట డా.ఉబ్బు నరసింహ, జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ రాము, వ్యాక్సిన్ మేనేజర్ ఉదయ్, సి హెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, సూపర్వైజర్ లు శ్యామల, లక్ష్మి, ఏఎన్ఎంలు హేమలత, శ్రీలత, మల్లీశ్వరి, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ఆశాలు యాదమ్మ, తదితరులు ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి

వర్షాలతో కల్లాల్లోనే తడిసిన ధాన్యం

అన్నదాతలను గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం అంతులేని నష్టాన్ని మిగిల్చింది. కూసుమంచి మండలంలో నష్ట తీవ్రత అధికంగా ఉంది. చేగొమ్మ గ్రామంలో ధాన్యపు రాసులు నీట మునిగాయి. గాలిదుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వర్షానికి ధాన్యమంతా తడిచిముద్దయింది. అలాగే, మరో 10 రోజుల్లో కోయాల్సి ఉన్న మామిడి పండ్లు కూడా ఈదురుగాలులకు నేలరాలాయి. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనూ, కల్లాల్లోనూ ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. తన ఏడాది కష్టాన్ని సుమారు గంటపాటు- వచ్చిన ఈదురుగాలి, వర్షం నేలపాలు చేశాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayIndia

ద.మ. రైల్వే యొక్క మిందు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

టెండర్ ప్రకటన నం.G/E.29/Tr./ టెండర్ ప్రకటన/6/2025-26

PUB/3452

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నెం.GTL-TRD-29-eTN-09-2025-26, **పని పేరు:** గుంతకల్ డివిజన్: GTL-RU సెక్షన్‌లో 120 TKM ప్రైవేట్ సైడింగ్స్ OHE మెయింటెనెన్స్ కార్యకలాపాల అవుట్‌సోర్సింగ్. **సుమారు విలువ:** రూ. 73,00,043/-, **బయానా:** రూ.1,46,000/-.

2. టెండర్ నెం.GTL-TRD-29-eTN-10-2025-26, **పని పేరు:** గుంతకల్ డివిజన్: 1) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, i) TBR- 154.456 Km, ii) TBR (P&C) 117 సెట్స్ మరియు iii) TFR (అన్ని ఫిట్టింగ్స్) 39.78 కి.మీ. GY-WADI, KLU-GTL & BAY-GTL , 2) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, SEJs-71 సెట్స్ రెనివల్ మరియు గ్లూడ్ జాయింట్స్ రెనివల్- 444 నెం.లు, SW-II- మొత్తం 51 సెట్స్ కొరకు కొత్త 60 కి.గ్రా. కర్వ్‌డ్/ థిక్ వెబ్ స్విచెస్, లీడ్ రైల్స్, CMS/WCMSC మరియు టర్నవుట్ స్లీపర్స్‌తో రన్నింగ్ లైన్స్‌పై ప్రస్తుతమున్న 52Kg/60Kg స్విచెస్, లీడ్ రైల్స్, క్రాసింగ్స్ మరియు PSC స్లీపర్స్ TTR (రైల్స్). FS+ TWS+ WCMSC-7 సెట్స్ (1 ఇన్ 81/2-2 సెట్స్, 1 ఇన్ 12-4 సెట్స్ మరియు 1 ఇన్ 16- సెట్), FS+ TWS+ CMSC- 29 సెట్స్ (1 ఇన్ 8 1/2-19 సెట్స్, 1 ఇన్ 12-10, FS+TWS-1 ఇన్ 8 1/2-1 సెట్, WCMSC:1 ఇన్ 12- 3 సెట్స్, DS-11 సెట్స్ BAY-GTL, RU-GTL-WADI, KLU-GTLలో. 3) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, i) 4.566 kms పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్‌తో సహా 250mmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకూప్‌మెంట్‌తో సహా కొత్త వైడర్ PSC స్లీపర్స్ (T-8746) 1540 No.s/Kmపై 60 Kg (C1-1) రైల్స్ (LWR)తో PSC స్లీపర్స్ 1310/1540 నెం.లు/ కి.మీ. డెన్సిటిపై ప్రస్తుతమున్న 52 కి.గ్రా. రైల్స్ CTR(S). ii) 5.941 kms పొడవు కొరకు 60Kg (C1-I) రైల్స్ (LWR)తో PSC స్లీపర్స్ M+7 డెన్సిటిపై ప్రస్తుతమున్న 52 Kg రైల్స్ TRR(S). iii) DMM-GY, DMM-PAK &KPD- TPTYలో 1.901 kms పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్‌తో సహా 250mmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకూప్‌మెంట్‌తో సహా కొత్త వైడర్ బేస్ స్లీపర్స్ (T-8746) 1540 డెన్సిటితో TSR (S). 4) ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, TBR (BCM): 69.56 Kmతో సహా, SW-II: మొత్తం 57 సెంట్స్ నెం.ల కొరకు డీప్ స్క్రీనింగ్‌తో సహా పాయింట్స్ మయు క్రాసింగ్ త్రూ బల్లాస్టింగ్. SW-III: TFR: 184.035 Km పొడవు (అన్ని ఫిట్టింగ్స్- 174.105 Km & CGRSP-9.93 Km), SW-VI: TTR: (CS: 02, CS+CMSC: 03, CMSC: 01, S+ TWS: 7, TWS+CMSC: 14& WCMSC:4) RU-GTL (UP&DN) NDL-DHNE -GTL (SL) GY-PDL (SL) సెక్షన్స్‌లో ADEE/TrD/GTL సబ్‌డివిజన్ పరిధిలో. **సుమారు విలువ:** రూ. 1,04,99,881/-, **బయానా:** రూ.2,02,500/-.

3. టెండర్ నెం. GTL-TRD-29-eTN-11-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్: i) KPD-TPTY సెక్షన్‌లో CTR(P)-5.962 Km, TRR(P)-50.597 Km, మరియు TSR(P) - 0.52 Kmతో సహా, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, ii) KPD-TPTY, RU-TPTY & DMM- PAK సెక్షన్‌లలో TBR-103.865 Km, TFR-158.762 Km, మరియు TTRR-15 సెట్స్‌తో సహా, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్, మరియు iii) ADEE/TrD/RU సబ్‌డివిజన్ అధికార పరిధిలో GDR-RU & RU-GTL సెక్షన్స్‌లో TTR-98 సెట్స్, TTRR-22సెట్స్, & గ్లూడ్ జాయింట్స్-52 నెం.లు, ట్రాక్ రెనివల్ పనుల కొరకు వివిధ ట్రాక్షన్ బాండ్స్ డిస్కనెక్షన్ మరియు రీకనెక్షన్. **సుమారు విలువ:** రూ. 98,97,096/-, **బయానా:** రూ.1,98,000/-

ముగింపు తేది మరియు సమయం: 26-05-2025న 15.00గం.

గమనిక : 1. టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా టెండరుదారులు **www.ireps.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయ బడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

A0616

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటు-వంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు- చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీ-దారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ

న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రవాద ఘటన జరిగిన తర్వాత ఈ సమావేశం జరగడం ఆసక్తికరంగా మారింది. ఉగ్రదాడిపై ఇరువురు నేతలు చర్చించినట్లు- అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ నివాసంలో దాదాపు 30 నిమిషాల పాటు భేటీ కొనసాగింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తొలిసారిగా ఇరువురు నేతలు కలుసుకున్నారు. భారత్, పాకిస్తాన్‌పై దాడి చేస్తుందని, పీఓకేని స్వాధీనం చేసుకుంటు-ందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యతన ఏర్పడింది. ఇటీవల, జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. పాకిస్తాన్‌కి చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐ ప్రమేయం ఉన్నట్లు- స్పష్టంగా తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

అధికారిపై చేయిచేసుకున్న కార్పోరేటర్‌పై కేసు

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

అధికారిపై చేయిచేసుకున్నందుకు గాను భాజపాకి చెందిన కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై రాకేశ్ జైస్వాల్ దాడి చేయడంతో.. ఆయనపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ స్పందించారు. అధికారులపై దాడులు చేస్తే సహించబోమన్నారు. అధికారులను పిలిచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు- అబిడ్స్ పోలీసులు కమిషనర్‌కు వివరించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కేసు నమోదు

నిజాంసాగర్ (జుక్కల్) మే 3, ప్రజాదర్బార్:

మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామ గేట్ సమీపంలో శనివారం ఇసుక టిప్పర్ ను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం గా వివరాలు ఇలా ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ నంబర్: TS12UB1606 ను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వడ్ల తరలింపులో వేగాన్ని పెంచాలి

రాజన్న సిరిసిల్ల, ప్రజాదర్బార్ :

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి పరిధిలో గల ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మాట్లాడుతూ వడ్లను తరలించడంలో హమాలీలు ఆలస్యం చేయవద్దని హమాలీలతో మాట్లాడారు ఒకవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందని తూకం వేసిన వడ్ల బస్తాలను వెంట వెంట రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు తెలిపారు లారీలు గోదాంకు వెళ్ళిన వెంటనే ఒక వ్యక్తిని పంపించి ట్రక్ షీట్ తీసుకోవాలని అన్నారు తూకంలో ఇలాంటి వ్యత్యాసం ఉండవద్దని ప్రభుత్వం ప్రకటించిన తూకానికే వడ్లను తూకం వేయాలన్నారు సుమారు వారం రోజుల వ్యవధిలో వడ్లను తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని దీనికి రైతులు సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్య లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు గంట పందిళ్ళ శ్రీనివాస్ రైతులు మహిళా సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం.. అనర్హులకు అందలం..!!

'ఇందిరమ్మ ఇళ్ల' లబ్ధిదారులు ఎంపికలో గందరగోళం
జాబితాలో చోటు దక్కక నిరుపేదల్లో అయోమయం
ఎక్కడికక్కడ గ్రామ సభలను అడ్డుకుంటున్న జనం
వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన గిరిజనులు

జూలూరుపాడు మే 03(ప్రజాదర్బార్)

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా క్షేత్రస్థాయిలో మాత్రం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అందుకు భిన్నంగా ఉంటున్నది. అసలైన పేదల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు జాబితాలో చేరిపోతుండడం, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారికే కట్టబెట్టి అర్హులకు అన్యాయం చేస్తున్నారంటూ రోజుకో చోట జనం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతుండడంతో అంతటా గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదిలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తుంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పైలట్ గ్రామం పోగా మిగిలిన గ్రామాలకు గృహాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వే జరుగుతున్నది. అయితే గతంలో ప్రభుత్వ పథకాలు పొంది, భూములు, ఇళ్లు వున్నా దరఖాస్తుదారుడి పేరు అర్హుల జాబితాలో చేరుతున్నాయని ఇలా చాలామంది అనర్హుల పేర్లు ఎల్-1, ఎల్-2లో ఉన్నాయి. అదీ గాక అనర్హుల పేర్లు అర్హుల జాబితాలోకి ఎక్కించారు. అంతేగాక ఇతర, పక్క జిల్లాల్లో ఆస్తి, పాస్తులుండి స్థానిక ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకున్న వారి పేరు జాబితాలో ప్రత్యక్షమవుతుండడంపై ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. తాము చెప్పిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ నాయకుల నుంచి వస్తున్న ఒత్తిడితో అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సర్వే చేస్తున్న జాబితాలో తమకు సమాచారం లేకుండానే పేర్లు ఎలా వచ్చాయో తెలియని గందరగోళ పరిస్థితి ఉందని వారు అంటున్నారు.

అధికారుల నిలదీతలు.!

ఇందిరమ్మ ఇళ్ల అర్హులను గుర్తించేందుకు ఇటీవల మరో సర్వే చేపట్టారు. ఇంతలో ఇందిరమ్మ కమిటీల సిఫారసుతో కొంతమందితో తాజాగా మరో జాబితా వచ్చింది. లబ్ధిదారుల జాబితాను వార్డుల వారీగా వేరు చేసి అధికారులతో సర్వే చేయించి రూపొందించిన లబ్ధిదారుల వివరాలతో అధికారులు మళ్లీ తిరిగి పరిశీలిస్తున్నారు. గతంలోని వివరాలకు, ప్రస్తుత జాబితాలోని వివరాలకు పొంతన లేకపోవడంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

ఇళ్ల కోసం తప్పని ఎదురుచూపులు.!

మండలవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించిన సమయంలో ఒక జాబితా ఉంటే. ఇల్లు వచ్చిన తర్వాత అందులో చాలామంది అర్హులను తొలగించి కేవలం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మాత్రమే అర్హుల జాబితాలో చేర్చారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అయితే జాబితాలో పేరు వచ్చిందని చాలామంది ఉన్న గుడిసెలు, పెంకుటిళ్లు, రేకులు తీసేసి ఇండ్లు నిర్మించుకుందామని ఎదురుచూస్తున్నారు. అర్హుల జాబితాలో పేర్లు లేకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. మొదటి విడత లో గ్రామసభ నిర్వహించినప్పుడు ఇళ్లు మంజూరయ్యాయని చెప్పిన అధికారులు ఇప్పుడు కేవలం 15 నుంచి 20ఇళ్లు మాత్రమే వచ్చాయనడంతో నిజమైన లబ్ధిదారులు కంగుతిన్నారు. ఇప్పటికైనా అధికారులు అర్హులను జాబితాలో చేర్చి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన.!!

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని పలు చోట్ల గొడవలకు దిగుతున్నారు. ఇదే నేపద్యంలో జూలూరుపాడు మండలం బేతాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రేగళ్ల తండాకు చెందిన కొంతమంది గ్రామస్థులు ఇందిరమ్మ ఇళ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టారు. దీనితో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అర్హులైన వారికి ఇల్లు కేటాయించకుండా అనర్హులకు ఇళ్ల కేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ ట్యాంక్ ఎక్కారు. తమకు న్యాయం జరిగే వరకు ట్యాంక్ దిగేది లేదని తెలిపారు. సన్న బియ్యం తో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు భోజనం వండి పెట్టిన రోజు ఇల్లు చూసిన ఎమ్మెల్యే మీకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తానని చెప్పాడని ఐనా తమకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించలేదని వాపోయారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, పంచాయతీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వారికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కిందకు దిగారు..

చెల్పూర్‌లో రూ.5 కోట్లతో ఆధునిక హంగులతో బస్టాండ్ నిర్మాణం

జెన్కో అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 3. భూపాలపల్లి నియోజకవర్గం లోని ఘనపురం మండలం చెల్పూర్ లో రూ. 5 కోట్ల నిధులతో అధునిక సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. చేల్పూర్ లోని జెన్కో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామికంగా సర్వే గంగా అభివృద్ధి చెందుతున్న చెల్పూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు అంతేగాక రాబోయే కాలంలో చిల్పూర్ మరింత అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని అందుకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో రెండు ఎకరాల నర విస్తీర్ణంలో బస్టాండ్ చెప్పడం జరుగుతుందని అన్నారు. బస్టాండ్

నిర్మాణం కి త్వరలోనే భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. 5 కొట్ట నిధులను సీఎస్ఆర్ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక త్వరలోనే ప్రయాణికులకు ఏడాది లోపు అందుబాటులోకి రానున్న బస్టాండ్ రానున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బస్టాండ్ నిర్మాణానికి ప్రత్యేక చలన చూపిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జెన్కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె టి పి సి శ్రీ ప్రకాష్, ఎస్సీలు,డిఇ లు, మాజీ ఎంపీపీ కాబట్టి రజిత రవీందర్, మాజీ సర్పంచులు కొత్త పద్మ వెంకన్న, జకినపల్లి బిక్షపతి, నాయకులు సూర్యుని సంపత్ రావు, పిన్నింటి మాధవరావు, లక్కం రాములు బుర్ర కొమురయ్య, తోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలి

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన

మోమిన్ పేట మే 3 ప్రజాదర్బార్. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకం కింద పనులను చేపట్టాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన అధికారులకు సూచించారు శనివారం మోమిన్ పేట మండల పరిధిలోని చీమలదరి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద ఎన్ని రోజులు పని చేస్తున్నారని, రోజుకు 307 రూపాయల చొప్పున చెల్లిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద పొలాలకు కట్టలు వేసుకోవడమే కాకుండా చెక్ డ్యామ్ ల నిర్మాణాలను పెద్ద మొత్తంలో చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. ఆదాయ వనరులు కల్పించే పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు మునగ, జామ , మామిడి, సీతాఫల్ పంటలను సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె అధికారులకు సూచించారు. పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ పర్యటన భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, కాంపోస్ట్ షెడ్, గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కింద చేపట్టిన పను లు, సీసీ కెమెరాల పనితీరు, ఆధార్ సేవా కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు.

గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఉమేష్, ఎంపీడీవో విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి,ఎపిఓ శంకర్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి బస్సు సర్వీసు ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

కీసర, మే 3 ప్రజా దర్బార్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయనీ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఏర్పాటు ఆర్టీసీ బస్సులను శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్యం ఉదయం,సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆలయం వరకు బస్సు దేవాలయానికి వచ్చే భక్తులకు రహదారి సౌకర్యం ఉన్నా భక్తులు ఇబ్బంది పడుతున్నారనీ తెలిసి,మంత్రి చొరవతో ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,241c సికింద్రాబాద్ స్టేషన్ నుంచి చీర్యాల ఆలయం వరకు బస్సు సర్వీసు ఉంటుందని తెలిపారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో పచ్చజెండాను ఊపి బస్ సర్వీస్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్,ధర్మకర్త శ్రీహరి గౌడ్,దమ్మాయి గూడ,నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, మే 3(ప్రజా దర్బార్) : వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్గనూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పేర్కొన్నారు.శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీస్తూ ఆటపాటలతో బోధన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు వజ్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల

కోదాడ, ఏప్రిల్ 03(ప్రజాదర్బార్): టిఎస్ఆర్టిసి లో ఎంతో కాలం నుంచి పెండింగ్ ఉన్న సమస్యలపై,ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, పిఆర్సి బకాయిలు, ఉద్యోగ పని భారం, ఉద్యోగ భద్రత లపై పోరాడుతూ ఈ నెల ఏడవ తారీఖు నుండి జరుగనున్న సమ్మెకు సిద్ధంగా రాష్ట్ర, జోనల్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు కోదాడ డిపో ఆవరణలో సమ్మె పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఆర్టీసీ జేఏసీ తో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు కే వి రత్నం,రాజశేఖర్,అబ్దుల్, ఉప్పలయ్య,జి ఎం రావు,జి వి స్వామి,బాబు,సంజయ్,గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక పట్టుకునే అధికారి ఎవరు..?

మరిపెడ ప్రజా దర్బార్ మే 3:- సీరోల్ మండలం చిలుకోయపాడు గ్రామన్నికి ఇసుక ట్రాక్టర్లు రాజ్యమేలుతున్నాయి. ప్రతి రోజూ పదుల సంఖ్యల్లో అక్రమ ఇసుక టాక్టర్ల డోర్నకల్ మండలంలో పలు గ్రామాలకు రవాణా జరుగుతుంది. ఈ అక్రమ ఇసుక టాక్టర్లను పట్టుకునే అధికారి లేరా..? చర్యలు తీసుకునే అధికారి లేరా..? అని స్థానిక ప్రజల నుంచి ఎదురవుతున్న ప్రశ్న .సామాన్య ప్రజలు ఇంటి నిర్మాణానానికి ఇసుక పరిమిషన్ ఇవ్వని అధికారులు.ఈ అక్రమ ఇసుక ట్రాక్టర్లుకు ఎందుకు సహకరిస్తున్నారు. సామాన్య ప్రజలకు ఒక న్యాయం.ఇసుక డాన్,లకు ఒక న్యాయమా ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నిరుపేదలకు దక్కని ఇందిరమ్మ ఇల్లు

మరిపెడ ప్రజా దర్బార్ మే 3:- మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీలో నిరుపేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారికే ఇండ్లు ఇవ్వడం ఇండ్లు ఉన్న వారికే భూములు ఉన్నవారికి ఇల్లు ఇవ్వడం జరుగుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను ఇచ్చిన ఇందిరమ్మ కమిటీలు ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారికి ఇవ్వడం గ్రామంలో పార్టీలలో రస బసగా మారుతుంది. గ్రామ ప్రజలు ప్రతి గడపగడప తిరుగుతూ అధికారులకు చెబుతున్న చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆన్లైన్లో నమోదు చేసుకోండి

మాడుగుల కర్తాల్ ఆమనగల్ తలకొండపల్లి మండలాల అధ్యక్షులు కొరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరకు కూడా

శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కార్యకర్తలకు పిలుపు

ఆమనగల్ ప్రతినిధిమే 2 ప్రజాదర్బార కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్ మండల కార్యకర్తల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కొరకు పార్టీ ఆఫ్ లో మండల అధ్యక్షులకు నమోదు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు కావున వెంటనే వారం రోజులలో దరఖాస్తు చేసుకోవాలని కార్యకర్తలకు తెలిపారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి కూడా నాలుగు మండలాల కొరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కొరకు 20 సంవత్సరాలుగా పనిచేసినటువంటి కార్యకర్తల నుండి దరఖాస్తులు చేసుకోవాలని కల్కుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

వెల్ నెస్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం

నిజామాబాద్, మే 03 : ప్రజా దర్బార్ ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ పాత భవనంలో కొనసాగుతున్న వెల్ నెస్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. నుడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లతో కలిసి వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు, చికిత్స కోసం వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెయిటింగ్ హాల్ తో పాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్, ఔషధాలను పంపిణీ చేసే గదులను అందుబాటులోకి తేవాలని, వెల్ నెస్ సెంటర్ కు ఆనుకుని ఉన్న గదులకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా వెయిటింగ్ హాల్ నిర్మించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగులకు, పాత్రికేయులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. సమావేశ మందిరం, పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సంఘ ప్రతినిధులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రావు, భూమాగౌడ్, రామ్ మోహన్ రావు, వెల్నెస్ సెంటర్ ఇంచార్జ్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిది

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి

మోమినిపేట మే 3 ప్రజాదర్బార్.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు అనారోగ్యానికి గురి అయిన వారికి ఆర్థిక సహాయం చేయడం వరము లాంటిదని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో 8 మంది లబ్ధిదారులకు 4 లక్షల 40 వేల సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని వయా ప్రయాసలు ఉన్నప్పటికీ నిరుపేదలను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనైనదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సీనియర్ నాయకులు మహంత్ సామి, అప్పర్, రఘురాం రెడ్డి, ప్రేమ్, రావుఫ్, బాబా, శాంసన్, సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల నిమిత్తం నిరుపేదలకు ప్రభుత్వం అందజేసే సహాయనిది

మౌలాలి,మే 3 (ప్రజా దర్బార్)

మౌలాలి డివిజన్ పరిధిలోని ముప్పరి శెట్టి అంజయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు మల్కాజ్గిరి బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ చేతులమీదుగా 36 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆనంద్ బాగ్ లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ, మౌలాలి డివిజన్‌కు చెందిన అంజయ్య ఎన్నో రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం కోలుకుంటున్నారని వైద్యానికి అయిన ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బికే శ్రీను, గుండా నిరంజన్,సంతోష్, యూసుఫ్,సలీం, సత్యనారాయణ, చారి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా

జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలి

జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సూచన

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా దర్బార్):

మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణా ళి కకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతం లో ప్రజలకు తెలియజేసేలాచర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్ర మైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి, వారికోసం నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు

గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

"ధరణికి వీడ్కోలు - భూభారతితో న్యాయానికి నూతన దిక్సూచి!"

కొందుర్గు మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి

కొందుర్గు మే 03(ప్రజాదర్బార్):-

తెలంగాణలో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలిచే భూభారతి చట్టం అమలుకు రంగం సిద్ధమైంది! ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టేందుకు రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గు మండలాన్ని ఎంపిక చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి వ్యవస్థ ఎందరో రైతుల భూములను భద్రత లేకుండా చేసింది. పేద ప్రజలు తమ హక్కుల కోసం వాదించుకునే పరిస్థితులు లేకుండా పోయాయి. ఇది కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా గుర్తించి, రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా షాద్ నగర్ సభలో ఈ సమస్యలపై గళం ఎత్తారు. అధికారంలోకి వచ్చాక ధరణిని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా... ఇప్పుడు 'భూభారతి' ద్వారా పునర్వ్యవస్థీకరణకి శ్రీకారం చుట్టారు. భూభారతి చట్టం రాష్ట్రంలో భూముల సమాచారం పారదర్శకంగా, సురక్షితంగా భద్రపరచే అత్యాధునిక డిజిటల్ ప్లాట్‌ఫాం. దీని ద్వారా రైతులకు న్యాయం, భూముల హక్కులకు రక్షణ లభించనుంది. "కొందుర్గు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం - ఇది మా రైతుల విజయం! ఇది కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమానికి నిదర్శనం!" అని జితేందర్ రెడ్డి గర్వంగా పేర్కొన్నారు. ఏప్రిల్ 14న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం - రైతుల చరిత్రలో నిలుస్తుందన్నది ప్రజాభిప్రాయ పడ్డారు.

ఎంపీడీఓ కార్యాలయానికి తాళం

ఆరు సంవత్సరాలుగా రెంట్ చెల్లించని కారణంగా భవన యజమాని ఆందోళన

జిల్లేడు చౌదరి గూడెంలో అవమానకర పరిణామం

ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతిఫలంగా తాళం

కొందుర్గు మే 03(ప్రజాదర్బార్):-

జిల్లేడు చౌదరి గూడెం మండలంలో శనివారం రోజు ఉదయం 10:00 గంటల సమయంలో జిల్లేడు చౌదరి గూడెం ఎంపీడీఓ కార్యాలయం ముందు అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. గత ఆరు సంవత్సరాలుగా అద్దె చెల్లించకపోవడంతో ఆ కార్యాలయ భవన యజమాని కోనేరు శ్రీనివాస్ స్వయంగా కార్యాలయానికి తాళం వేశారు. ఉమ్మడి కొందుర్గు మండల నుంచి విభజించబడి నూతనంగా ఏర్పడిన ఈ మండలానికి ప్రభుత్వ భవనాల కొరత కారణంగా ఎంపీడీఓ కార్యాలయం తాత్కాలికంగా శ్రీనివాస్ ఇంటిలో కొనసాగుతుంది. అయితే, భవనం అద్దె కోసం ప్రభుత్వ అధికారులు మౌనం పాటించడంతో పరిస్థితి తారాస్థాయికి చేరింది. "ఆరు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా అద్దె రాకపోవడం ఎంత దౌర్భాగ్యం? న్యాయం కోసం నడిచిన రోడ్డంతా తలదించుకునేలా ఉంది,"

అంటూ తన వేదనను వ్యక్తం చేశారు శ్రీనివాస్. ఈ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తోందని, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకొని సమస్యకు పరిష్కారం చూపాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ధాన్యాన్ని తాలు లేకుండా శుభ్రపర్చాలి

కాంటాలు త్వరగా వేపించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

కోదాడ,మే 03(ప్రజాదర్బార్):

ధాన్యంకొనుగోలు కేంద్రాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు.శనివారం మోతె మండలం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే మోతే, హుస్సేనాబాద్, మామిళ్ళగూడెం కొనుగోలు కేంద్రాలను అలాగే పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నామవారం స్టేజి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం లో తాలు, గడ్డి లేకుండా శుభ్రంగా ఉంటేనే మిల్లర్లు పెండింగ్ పెట్టకుండా దిగుమతి చేసుకుంటారని తెలిపారు.ఆకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం ను కాంటాలు వేగంగా వేసి లారీల ద్వారా ధాన్యం ఎగుమతి చేయగానే ట్యాబు ఎంట్రీ, బిల్లు లు ట్యాగ్ వెంటనే చేయాలని సూచించారు.మోతే నుండి 3580 క్వింటాలు,మామిళ్ళగూడెం 5248 క్వింటాలు, హుస్సేనాబాద్ నుండి 3230 క్వింటాలు, నామవరం పిఎ సి ఎస్ నుండి 9800 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎపియం వెంకయ్య,పిఎసిఎస్ సిఈఓ అనంతరెడ్డి,సెంటర్ ఇంచార్జి లు ఎస్ రామకృష్ణ, వి శ్రీనయ్య, బి శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

21,22,23 ప్యాకేజీ పనులు పూర్తిగాకపోడానికి

కేసీఆర్ ప్రభుత్వమే కారణం

ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి మే 03

శుక్రవారం రోజున పిసిసి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణంలో స్థానిక శుభం గార్డెన్ లో విస్తృత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారులు సభ్యులు మాట్లాడుతూ ప్యాకేజీ పనులు 21 22 23 ఆగడానికి కెసిఆర్ ఏ కారణమని ఆయన ఆరోపించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనుల నిధులను దారి మళ్లింపు చేసి కాలేశ్వరం కు వాడుకున్న ఘనత కేసిఆర్కే దక్కుతుంది. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జుక్కల్ MLA లక్ష్మీ కాంతారావు . ఎల్లారెడ్డి మదన్ మోహన్ రావు . మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఆగ్రో పరిశ్రమల రాష్ట్ర చైర్మన్ కాసుల బాలరాజ్. జిల్లా ఇన్చార్జ్ లు. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ.. ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. ప్రజలు మనల్ని నాయకులుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు.

ఈరోజు బిఆర్ఎస్ బీజేపీ జిల్లాకు చేసిందేమీ లేదు. ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి. 2025 నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థాల కొరకు ఆపినారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టీ కాంట్రాక్టులకు ఇచ్చారు చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలి

ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం

ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులుగా తీర్చిదిద్దుతాం. జిల్లాలో క్రమపద్ధతిలో నీళ్లు నిల్వ చేస్తూ పంటలు పండిస్తున్నాము

అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం, భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము.

Kcr డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది.

ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళు న్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి

పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచేది ఎవరు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి.కావున మనలో మనం కలిసి ఉండాలి. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి మీద ప్రేమతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు

ఇటీవల చలివేంద్రం ఏర్పాటు

నేడు గ్రామ పంచాయతీ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ..!

శాయంపేట,మే3 ప్రజాదర్బార్ :

తల్లి మీద వున్నా ప్రేమతో చిట్టిరెడ్డి విజయ్ రెడ్డి సొంత గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇటీవల విజయలక్ష్మి స్మారకార్థంగా ఆటో డ్రైవర్ల కోసం, వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. దాంతో ఆటో డ్రైవర్లు, స్థానికులు విజయ్ రెడ్డి ని అభినందించారు. నేడు గ్రామ పంచాయితీ కార్మికుల సేవలు మరువలేనివని, గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచుతున్నారని వారిని గుర్తించి వారికి సన్మానం చేసి, వస్త్రాలు అందజేశారు.

అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది విజయ్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి, మాజీ

ఎంపిటిసిలు గజ్జి ఐలయ్య, బగ్గీ రవి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తప్పేట్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగ్గి ఫైడి, పెరుమాండ్ల భద్రయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గజ్జి సదయ్య రావుల మురళి, సాంబరాజు పాల్గొన్నారు.

కన్న ఊరు కోసం మరిన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతా
– చిట్టిరెడ్డి విజయ్ రెడ్డి

కన్న ఊరు కోసం, గ్రామ ప్రజల కోసం మరిన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటా.

గ్రామ అభివృద్ధికి కూడా సహకరిస్తా. మా తల్లి చిట్టిరెడ్డి విజయలక్ష్మి స్మారకార్థంగా మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపడు తూ, తల్లి మీద ప్రేమను తెలియజేస్తా. మా అమ్మ మాకు చెప్పిన మాటలు, నేర్పిన గుణపాఠం, మా జీవితానికి వేసిన బాటలు మర్చిపోలేం.. సేవా రూపంలో జ్ఞాపకం చేసుకుంటూనే ఉంటాం.

ఐ ఎన్ టి యు సి

78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్ మే 3 ప్రజా దర్బార్

హుజూర్నగర్ నియోజకవర్గ, ఐఎన్టీయూసీ శ్రేణులు, హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో ఐఎన్టీయూసీ ఆర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును, కట్ చేసి కార్మికులతో కలిసి మిఠాయిలు పంచుకున్న రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947 మే 3న ఐఎన్టియుసి మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్మాణం చేయబడిందని, నేటికీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారతదేశంలో మూడు కోట్ల 90 లక్షల, కార్మిక సభ్యత్వాన్ని కలిగి అతి పెద్ద ట్రేడ్ యూనియన్ గా నిలిచిందని, మన హుజూర్నగర్ నియోజకవర్గంలో కూడా, రాష్ట్ర ఇరిగేషన్ సీవిల్ సప్లై శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సూచనలతో, ప్రభుత్వ రంగ కార్మిక యూనియన్ను ప్రైవేట్ పరిశ్రమలలో అసంఘటిత రంగాల లో ఐఎన్టీయూసీ అనుబంధంగా యూనియన్లను ఏర్పాటు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం నిరంతరం, శ్రమిస్తున్న యూనియన్ ఐఎన్టీయూసీ అని వారు తెలిపినారు, కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, మేళ్లచెరువు ముక్కంటి ,పాశం రామరాజు యాదవ్, సలిగంటి జానయ్య, యోహాన్, షేక్ జాన్ సైదా, కస్తాల దిల్లు, లలిత, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు,



ఆధునిక మోడల్

బస్టాండ్‌కు భూమి పూజ

హాజరు కానున్న మంత్రులు పొన్నం, దనసరి అనసూయ సీతక్క

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

పైడాకుల అశోక్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మే 03 (ప్రజాదర్బార్):

నేడు ఉదయం 9 గంటలకు ములుగు జిల్లా కేంద్రం లోనీ ఆధునిక మోడల్ బస్ స్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేయడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క వస్తున్న సందర్భంగా ములుగు గట్టమ్మ దేవాలయం నుండి లీలా గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకాలని అనంతరం లీలా గార్డెన్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని మండల పార్టీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు,ముస్లిం మైనారిటీ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉప్పల్ :మే 3(ప్రజా దర్బార్ ప్రతినిధి)

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అర్చన గుట్టి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . గణేశా పంచరత్న, సరోజ దళ నేత్రి, మాధవ మాధవ, భో శంభో, ఒకపరి కొకపరి, పద్మావతి పరిణయం నృత్య రూపకం అంశాలను సహస్ర, కీర్తన, హంసిని, సింధూర, శ్రీహిత, సుదీక్ష, హర్షిని, తనిష్క, రుహానిక, తాన్విశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. వెంకట్ రెడ్డి చైర్మన్ జి వి ఆర్ కల్చరల్ ఫౌండేషన్ మరియు ఊర్వశి అంబటి కూచిపూడి కళాకారిణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

నకిరేకల్ ఎమ్మెల్యే

నూతన గృహప్రవేశం

పాల్గొన్న శాసనసభ,శాసన మండలి స్పీకర్ లు, ఎంపీ, ఎమ్మెల్యేలు

నకిరేకల్ మే 03 (ప్రజా దర్బార్)

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతనంగా నిర్మించిన ఇంటిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున వేద పండితుల అర్చకత్వంలో గృహప్రవేశం, హోమం, సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ,శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, పలువురు రాజకీయ నేతలు, నాయకులు తదితరులు హాజరై ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేశారు.

గాలి వానలకు దెబ్బతిన్న ఉద్యాన

పంటలను పరిశీలించిన అధికారులు

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 3.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇటీవల గాలివానకు నష్టపోయిన ఉద్యాన పంటలను పరిశీలించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశంతో శనివారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునీల్, కుమార్ మాహ దేవ్పూర్ అధికారి వై.మణి లు పరిశీలించారు. జిల్లాలోని రేగొండ మండలం రేపకపల్లి లో అరటి తోటలను ఘనపురం మండలం బుర్రకాయలగూడేం పరిధిలో మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనవేస్తున్నట్లు పేర్కొన్నారు జిల్లాలో జరిగిన ఉద్యాన పంటల నష్టాలను తయారుచేసి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు.

రానున్న మూడు రోజులపాటు ఉమ్మడి

మహబూబునగర్ జిల్లాలో మోస్తారు వర్షాలు

హెచ్చరించిన వాతావరణ శాఖ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

రాబోవు 3 రోజులలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. శని ఆదివారాలలో తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం, సిద్దిపేట యాదాద్రి భువనగిరి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఈనెల 3, 4 తేదీలలో ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి,వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలలో ఉరుములు మెరుపులతో కూడిన గాలి వాన కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదవ తేదీ సోమవారం కూడా తెలంగాణ రాష్ట్రం లోని రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ సూర్యాపేట మహబూబాబాద్ వరంగల్ హనుమకొండ జనగాం సిద్దిపేట జిల్లాలలో 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మంచిర్యాల యాదాద్రి భువనగిరి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ వనపర్తి నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాలలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈనెల 6 (మంగళవారం) కూడా ఇదే విధమైన పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

సీనియర్ జర్నలిస్టులను సన్మానించిన జస్టిస్ వామన్ రావు

తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం

హైదరాబాద్, మే 03 (ప్రజా దర్బార్) :

సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం

కృషి చేస్తున్న పత్రికలను, పాత్రికేయులను ప్రజలు గుర్తించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో బర్కత్పురాలోని ఆయన కార్యాలయంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో 30 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు జూలూరి రమేష్, గొరిగే రమేష్ లను మాజీ జస్టిస్ వామన్ రావు ఆరెకటిక సంఘం నాయకుడు బి.సూర్య, ప్రముఖ సంఘ సేవకులు జి.వేణుగోపాల్ లతో కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుండి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి

ఆలయ బ్రహ్మోత్సవములు

మర్పల్లి మే 3. ప్రజా దర్బార్.

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని బిల్కల్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి దేవాలయం, సత్యధామములో నేటి నుండి అనగా మే మూడవ తేదీ 2025 ఆదివారం నుండి మూడు రోజులపాటు ఆలయ బ్రహ్మోత్సవములు భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరపనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మోటూరి వెంకట. స్వరూపారాణి, దుర్గాప్రసాద్, మరియు ఆలయ అభివృద్ధి అధికారి అడ్వకేట్ శ్రీనివాసులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మే 4వ తేదీ. 2025. ఆదివారం నాడు ఉదయం 8. గంటలకు సూర్య వందనం, గోపూజ, గణపతి పూజ, పుణ్య వాచనం సుబ్రహ్మణ్య, నవగ్రహ పూజ, అగ్ని ప్రతిష్టాపన, గణపతి హోమము హారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాదం చేయబడుతుందని వారు తెలిపారు. మే 5వ తేదీ 2025. సోమవారం నాడు ఉదయం 8 గంటలకు గణపతి పూజ స్థాపిత దేవత ఆరాధన, స్థాపిత మండప దేవతా సామూహిక కుంకుమార్చన, ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతం, మరియు 12 గంటల 30 నిమిషాలకు అన్న ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఉంటాయని, అలాగే మే6. వ తేదీ 2025. మంగళవారం నాడు ఉదయం 8 గంటలకు సుబ్రహ్మణ్య, గరుడ మరియు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వార్లకు అభిషేకం, స్థాపిత దేవతా మూల మంత్ర హవనం, పూర్ణాహుతి, స్వామి వారి దివ్య దర్శనం, కళ్యాణం తదుపరి శిఖరానికి కుంభాభిషేకం, ఊరేగింపు మరియు అన్న ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు జరపబడతాయని వారు తెలిపారు. ఈ ఆలయానికి రావడానికి ముంబై హైవే, సదాశివపేట దాటిన తరువాత ఆరూరు స్టేజి నుండి ఎడమవైపు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుందని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం8309281284,9703392754,9849279769. ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని వారన్నారు. ఈ బ్రహ్మోత్సవం కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ

జిల్లాలోని పలు ఆసుపత్రులను తనిఖీ చేసిన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ శనివారం జిల్లాలోని పలు ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి స్కానింగ్ ల కోసం వచ్చిన ప్రతి వ్యక్తికి స్కానింగ్ చేయాలని, కానీ డాక్టర్ స్లిప్పు లేకుండా స్కానింగ్ చేయరానని ఆదేశించారు. ప్రతినెల రిపోర్టులను సకాలంలో తప్పకుండా పంపించాలని ఆదేశించారు. ప్రత్యేక కారణం లేకుండా అబార్షన్లు చేయరాదని, అలా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు అసలే చేయరాదని ఒకవేళ చేసినట్లు తమ దృష్టికి వస్తే మాత్రం అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యాధికారులు ప్రైవేటు క్లినిక్లను నిర్వహించకూడదన్నారు. ప్రభుత్వ వైద్యులై ఉండి అనుమతి లేకుండా క్లినిక్ లను నిర్వహించిన, అర్హతకు మించి శాస్త్ర చికిత్సలు చేసిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతా యని అన్నారు. అలాంటి క్లినిక్ లను ఆసుపత్రులను మూసివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారిని మంజుల పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించే బాధ్యత అధికారులదే

ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి - కలెక్టర్

దేవరకొండ మే 03 (ప్రజాదర్బార్)

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె పథకాలనన్నింటిని సాధ్యమైనంత ఎక్కువగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరారు. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత సాధ్యమైనంత మేర ఎక్కువ ఫలితాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.శనివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 70శాతం రాష్ట్ర ప్రభుత్వ 30 శాతం వాటా తో దర్తి ఆబా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎం ఎల్ ఏ తెలిపారు .ఈ పథకం కింద దేవరకొండ నియోజకవర్గం లోని 29 గిరిజన గ్రామాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తాగునీటి పథకంలో భాగంగా స్థానిక తండాలలో సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలన్నింటినీ గుర్తించి వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తండా గ్రామపంచాయతీలలో పనులన్నింటిని చేపట్టాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలకై ప్రతిపాదనలు సమర్పించాలని, వాటికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్య ఆరోగ్య సదు పాయాలను చెంచు తాండాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాలంటీర్ల నియామకంలో స్థానికులకే అవకాశం కల్పించాలని, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణంలో భాగంగా ఒక తాండ నుండి మరో తాండకి రోడ్డు సౌకర్యాలు కల్పించేలా చూడాలని, రెడ్కో ద్వారా గుర్తించిన 29 గ్రామాలలో సర్వే నిర్వహించి సోలార్ ద్వారా వ్యవసాయ బోర్లు, వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్య శాఖ ద్వారా గిరిజనులు చేపల ఉత్పత్తులు అమ్ముకునేందుకు గాను మొబైల్ వ్యాన్లతో పాటు ,గిరిజన సొసైటీల సహకారంతో చేపలు పట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఉన్న డిమాండ్లను తెలుసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో దర్తి ఆబ ఆవాస్ యోజన పథకానికిగాను 29 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, 50శాతం గిరిజన జనాభా ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామాలలో సివిల్ పనులపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని, పనులు శాశ్వతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిపాదనలు పంపేటప్పుడు అధికారులు పూర్తి జాగ్రత్తగా అన్నింటిని తెలుసుకోని ప్రతిపాదనలు సమర్పించాలని, ఈ నెల 13 లోగా ప్రతిపాదిత పనులన్నింటికీ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, అంగన్వాడి, పంచాయతీరాజ్, వైద్యం, విద్య , గ్రామీణాభివృద్ధి, మత్స్య రెడ్ కో ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి సంపులకు ప్రతిపాదించాలని, మత్స్యశాఖ ద్వారా కమ్యూనిటీ ఫిషింగ్ కు, అదే విధంగా మొబైల్ ఫిష్ యూనిట్లు ప్రతిపాదించాలన్నారు. రెడ్ కో తరఫున సోలార్ పవర్ తోవీధి దీపాల ఏర్పాటు, వ్యవసాయబావుల కు కనిక్షన్ కు 29 గ్రామాలలో సర్వే చేసి ఎక్కడ అవసరముందో రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ భవనాల కు ప్రతిపాదనలు పంపించాలని ,ముందుగా అద్దె భవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు ఉండాలని ఆమె స్పష్టం చేశారు.సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ దర్తి ఆబా యోజన పథకం గురించి వివరించారు.

ఈ సమీక్ష సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇన్చార్జి పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్ర రెడ్డి ,ఎంపీడీవో డేనియల్, జిల్లా మత్స్యశాఖ అధికారి సూచరిత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరయ్యారు.

కేంద్ర మంత్రుల పర్యటన కొరకు

పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-

జిల్లాలో ఈ నెల 5వ తేదీన కేంద్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ ఎ. ఎస్. పి. చిత్తరంజన్ లతో కలిసి కేంద్ర మంత్రుల పర్యటన, ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 వరుసల జాతీయ రహదారి - 363 ను ఈ నెల ఐదవ తేదీన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ఇతర కేంద్ర మంత్రులతో కలిసి ప్రారంభిస్తారని, ఈ నేపథ్యంలో కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో హెలిపాడ్, బహిరంగ సభ సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రుల పర్యటనలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు కేటాయించిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, హెలిపాడ్, సభాస్థలి వద్ద బందోబస్తు ఏర్పాటు, వేదిక అలంకరణ, ప్రముఖుల గ్యాలరీ, మీడియా గ్యాలరీ, అనుమతి పాసులు జారీ, వాహనాల పార్కింగ్, కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు అల్పాహారం, త్రాగునీరు, సభకు వచ్చే ప్రజలకు భోజనం, త్రాగునీరు ఎలాంటి రద్దీ లేకుండా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, కేంద్ర మంత్రుల పర్యటన ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులు ఉండకూడదు

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-

నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఒక్క అనర్హులు కూడా ఉండకూడదని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల జాబితా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఏ ఒక్క అనర్హుడి పేరు ఉండకూడదని, జాబితా పూర్తి స్పష్టంగా, పారదర్శకంగా రూపొందించాలని, జాబితాలో అవకతవకలు ఉన్నట్లయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పథకం ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలని, జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండాలని తెలిపారు. పైలట్గా ఎంపికైన గ్రామాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రారంభించేలా అధికారులు దృష్టి సారించాలని, జూన్ మాసంలో వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోతాయని, పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు మంజూరైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని తెలిపారు. నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులో మంజూరు చేసేలా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్లీ బర్డ్‌ను సద్వినియోగం చేసుకోండి

నగర మేయర్ గుండు సుధారాణి

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై కమిషనర్ తో కలసి అధికారులతో సమీక్షించిన మేయర్

వరంగల్ ప్రజాదర్బార్ మే 3

ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు.

అధికారులు ఫీజులు చెల్లించిన వారికి త్వరితంగా క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు జారీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఏక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అన్నారు. వేసవిలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగరవ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షేడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడుగా కుక్కలకు, పక్షులకు నీతి తొట్టెలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రత వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో నిర్మాణాలు లేకుండా చూడాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఎలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని టపాకాయలు తయారు కేంద్రాల వద్ద, ఎక్కువ గన్నీ బ్యాగులు ఉన్నచోట్ల, ప్లాస్టిక్ సామాగ్రి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిల గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు.

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్లీ బర్డ్ ద్వారా పన్ను పై 5 శాతం రిబెట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు.

ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడెల్లి ఓదెలును సన్మానించిన మంత్రి సీతక్క

ములుగు,ఏప్రిల్ 03(ప్రజాదర్బార్):

ములుగు జిల్లా ములుగు మండలం రాయిని గూడెం గ్రామానికి చెందిన గూడేల్లి ఓదెలు కేతమని దంపతులు వృత్తి రీత్యా మెకానిక్ పని చేసుకుంటూ గ్రామాభివృద్ధికి అనేక రకాలుగా తనకు తోచిన విధంగా గ్రామ ప్రజల కు సేవలందిస్తూ అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాయిని గూడెం గ్రామంలో పోచమ్మ దేవాలయం కు గేటుతో కూడిన ఫెన్సింగ్ నిర్మించి ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన గూడెల్లి ఓదెలు ను మంత్రి సీతక్క శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి గ్రామానికి,గ్రామ ప్రజలకు పేరుతో పాటు అభివృద్ధికి పాటుపడాలని ఓదెలు ను అభినందించారు. ఒక సామాన్య మెకానిక్ అందిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని మీలాంటి దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల గ్రామాలు పట్టణాలతో సమానంగా అభివృద్ధి చెందుతాయని గూడెల్లి ఓదెలు ను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం మాజీ సర్పంచ్ పిడబోయిన స్వామి, ఎర్రబెల్లి దేవేందర్ రావు, రవీందర్, ఈశాల రామచంద్రు, తవిటి నారాయణ, చెరుకుల సుశీల,కవిత నర్సక్క, రాయిని గూడెం ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో ఘనంగా ఎఐవైఎఫ్

66వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

జెండా ఆవిష్కరించిన ఎఐవైఎఫ్ రాష్ట్ర మాజి నాయకులు సోమరాజు

మేడిపల్లి,మే03(ప్రజాదర్బార్) :

విద్య,వైద్య,ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు కలిగిఉండాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర మాజి నాయకులు సోమరాజు పిలుపునిచ్చారు.ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో యువజన సంఘం జెండాను సోమరాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర మాజి నాయకులు సోమరాజు,ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు.యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను,దేశభక్తి,లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను,నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం కృషి సల్పుతున్నదన్నారు.దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో యువకులను సమీకరించి వీరోచి తమైన పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్తారి,ఖాదర్,పృద్వి, నాగచైతన్య,ఎషూ,అఖిలేష్,ప్రశాంత్,వంశి,దుగ్గు సాయి పాల్గొన్నారు.

రూ.47,05,452 విలువైన కళ్యాణలక్ష్మీ

చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 3.

భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 47,05,452 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులిముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పంపిణీ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులు, అధికారులతో కలిసి గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ 66వ

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదాద్రి(మే 03)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్:

మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నర్సింహాచారి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మారోజు నర్సింహాచారి,సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య,వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం,పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని,సమగ్ర యువజన విధానం కోసం,ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి అమలు చేయాలని వారన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని,దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ పోరాటాలు చేస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో భూష శివ,చంద్రమౌళి,పూడూరు నరేష్,బాలగోని మత్స్యగిరి,ఎంగేజ్ ప్రశాంత్,ఉయ్యాల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనేందుకు

సర్వం సిద్ధం కావాలి

అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 3(ప్రజాదర్బార్)

జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం వరి ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 129 కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట వర్షాల ధాన్యం తడిసిపోకుండా కావలసిన తాడిపత్రీలు, సంచులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తూనిక, తేమ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లకు చేరవేయాలని ఆయన తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు హమాలీలను పెంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా చేసేందుకు వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ ఏడి సారంగపాణి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఐఎన్టియుసి 78వ

ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి, మే03(ప్రజాదర్బార్)

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గని వద్ద యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఐఎన్టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు సిహెచ్ భీమ్రావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగే స్వామి జెండాను ఆవిష్కరించి, కేకును కట్ చేశారు. అనంతరం బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కార్మికులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. 1947 మే 3న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య బేబీ కృపాలాని ఐఎన్టీయూసీ ని స్థాపించారని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసి అనేక హక్కులను సాధించిపెట్టిన ఘన చరిత్ర ఐఎన్టియుసి యూనియన్ ది అని కొనియాడారు. 30 మిలియన్లకు పైగా సభ్యత్వాలు కలిగిన ఏకైక కార్మిక సంఘం అని అన్నారు. జాతీయస్థాయిలో ఇన్ని సభ్యత్వాలు కలిగి ఉండడానికి ప్రధాన కారణం జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ లు కార్మికుల హక్కులను సాధించడమే ధ్యేయంగా నేటి వరకు కృషి చేయడమే అన్నారు. రానున్న రోజులలో యూనియన్ను మరింత బలమైన కార్మిక సంఘంగా నిర్మించడం కోసం వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు పేరం రమేష్, ల్యాగల శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి నంబయ్య, జిల్లా కార్యదర్శి బీమ్ రవి, ఉపాధ్యక్షులు జే నర్సింగ్, ఫిట్ అసిస్టెంట్ కార్యదర్శిలు మహేష్ రెడ్డి, శ్రీను, రవి, కార్యదర్శులు చందు పటేల్, బి అశోక్, మాసు పెద్ది రాజు, మహేందర్ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా కీసర సంతోష్ రెడ్డి
జన్మదిన వేడుకలు

ప్రజాదర్బార్, మోతె, మే 3

శనివారం మోతె మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నామవరం స్టేజి నుండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సెంటర్ వరకు

1000 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంరం మండల కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. మండలంలో అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు. అశేష జన వాహినిగా తరలివచ్చిన కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభివాదం చేశారు. రాఘవ పురం స్టేజ్ పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భారీ తరలి వచ్చిన కార్యకర్తలు పుష్పగుచ్చాలతో శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారుగా మూడువేల మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడు జితేందర్‌పై
దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

దుర్గ ప్రసాద్

ప్రజా దర్బార్ / జవహర్ నగర్ :

దివ్యాంగుడైన పంతులు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొ మొనార్ దుర్గ ప్రసాద్ అన్నారు శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ పాతబస్తీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో దివ్యాంగుడు జితేందర్ శర్మ పై కొందరు వ్యక్తులు దాడి చేశారని సదరు వ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ఇప్పటికైనా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు వంగ శ్రీనివాస్ రెడ్డి మొరిగాడి నరసింహ గౌడ్ బత్తిని బిక్షపతి గౌడ్ బి రమేష్ శ్రీనివాస్ బాబు ధనరాజ్ నరసింహ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జై బాబు,జై భీమ్,
జై సంవిధాన్ పాదయాత్ర

యాదాద్రి(మే 03)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్:

మండల పరిధిలోని వేములకొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి పిలుపు మేరకు స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు భారత దేశ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు గ్రామంలో పాదయాత్ర చేపట్టారు.అనంతరం మహాత్మా గాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి వారి ఆశయసాధనలో ముందుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం,మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్,మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాడిగళ్ల రవి కార్యదర్శి ఏనుగుల నర్సింహా,యూత్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీను నాయకులు బద్దం సంజీవరెడ్డి,పులిపలుపుల రాములు,ఆకుల మల్లేశం,చెరుకు శివయ్య,కాసుల వెంకన్న,చిలుగూరి సత్తిరెడ్డి,కొండూరు సాయి,పులిపలుపుల అంజయ్య,కాడిగళ్ల రామనర్సింహ,చిన్న లింగయ్య,రమేష్,జంగం రాములు,వేముల నర్సింహా,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలివేటెట్ కారిడార్ పనుల నిర్లక్ష్యంపై
ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నిరసన ర్యాలీ

ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలి

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

ఉప్పల్: మే 3
(ప్రజా దర్బార్ ప్రతినిధి)

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ శనివారం

నిరసన ర్యాలీ చేపట్టారు. వందలాది మంది, ప్రభాకర్ చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మహాంకాళి గుడి నుంచి ఈ నిరసన ర్యాలీ కొనసాగింది. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి శ్రీకారం చుడతని ప్రభాకర్ హెచ్చరించారు. ఎలివేటెట్ కారిడార్ పూర్తయితే ఉప్పల్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీ పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఉప్పల్ ప్రజల కష్టాలు కూడా తొలగిపోతాయని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో ఉప్పల్, వరంగల్ ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. దాంతో ఉప్పల్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే తాను ఎమ్మెల్యేగా వున్నప్పుడు అనేక సార్లు డిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ తెచ్చానన్నారు. అప్పటి నుంచి రాష్ట్ర పాలకుల అలక్ష్యం మూలంగా ఎలివేటెడ్ కారిడార్ పనులు మందగమనంలో సాగుతున్నాయని

ప్రభాకర్ విమర్శించారు. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఎక్కడ ప్రభాకర్ కు పేరు వస్తుందో, బిజేపి బలం పెరుగుతుందో అనే భయంతో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎలివేటెడ్ కారిడార్ పనులు పక్కనపెట్టారని ఆరోపించారు.

ఉప్పల్ నుంచి యాదగిరిగుట్ట, వరంగల్ ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని ప్రారంభించింది. బిఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు ఎలాంటి వైఖరి అనుసరించిందో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యపు ధోరణి అనుసరిస్తోందని ప్రభాకర్ దుయ్యబట్టారు. తాను ఉప్పల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ గారు స్వయంగా మంజూరు చేసిన సందర్భాన్ని ప్రభాకర్ గుర్తు చేశారు. ఈ కారిడార్ పనులను స్వయంగా నితిన్ గడ్కరి శంకుస్థాపన చేయడం జరిగింది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారిడార్ నిర్మాణం కోసం రూ. 600 కోట్లు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 600 కోట్లు ఇచ్చినా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరేళ్లపాటు ఆలస్యం చేసింది. అడుగడుగునా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహించింది. తాను పదే పదే వెంటపడి పనులు నిరంతరం పర్యవేక్షించడం వల్ల ఈ మాత్రం అడుగులు పడ్డాయన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోందని ప్రభాకర్ ఆరోపించారు. గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో ఎలాంటి పురోగతి లేకుండా పోయిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తిరిగి పనులు ప్రారంభించి, వేగ వంతం చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఉప్పల్ వస్తున్నారని ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు గొరిగే కృష్ణ రావుల బాలకృష్ణ గౌడ్ శ్రీనివాస శర్మ దేవసాని బాలచందర్ బొంగు రమేష్ గౌడ్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి రేవు నరసింహ కొల్లు బాల్ రాజ్, ఏసూరు యాదగిరి పోతగోని గోపాల్ గౌడ్ బిజెపి డివిజన్ అధ్యక్షులు రాం ప్రదీప్, సంతోష్ గుప్తా, శాంతి కిరణ్, సంధ్యారెడ్డి, బోరంపేట మురళి, వర్కల రాజేందర్ గౌడ్, ఉప్పు శంకర్, రాము యాదవ్ సంఘీ స్వామి చంద్రయ్య జ్యోతి మేనక తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు

భద్రాద్రి కొత్తగూడెం మే 03 ప్రజాదర్బార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ గ్రామ పంచాయతీ పరిధిలోని జం గాల పల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి గుట్టను జెసిపితో తవ్వి టిప్పర్లతో గ్రావెల్ తోలకాలు జరుపుతు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నా రనే ఆరోపణలు సర్వత్రత వ్యక్తమౌతు న్నాయి.ప్రకృతి వరించిన గుట్టల పై ఉన్న వృక్షములను తొలగించి గ్రావెల్ ను తవ్వి టిప్పర్లతో ఇసుక ర్యాంపులకు రోడ్డు నిర్మా ణం చేపడుతుంటే భూగర్భ జలాలలో తేమ ఇంకిపోయి వ్యవసాయ బోర్లు, గృహ అవసరాల కోసం ఇళ్ళలో వేసు కున్న బోర్లు, వీధులలో ఏర్పాటుచేసిన చేతిపంపులలో బావులలో నీళ్ళు ఇంకి పోయి ప్రజల అవ సరాలకు నీళ్లు లేక అనేక కష్టాలు పడుతు న్నారనే విమ ర్శ లు ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.ఇసుక ర్యాంపుల నిర్వాహకులు స్వార్థ ప్రయో జనాల కోసం ప్రభుత్వ భూ ములలో భారీ గుట్టలను ప్రభుత్వ రెవె న్యూ,భూగర్భ గనుల శాఖల (మైనింగ్) అధికారుల నుం డి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తోలకాలు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం చర్ల మండలంలో ఇసుక ర్యాంపుల కొరకు భారీ గుట్టలను తవ్వి గ్రావెల్ గోదావరిలో రోడ్లు వేస్తున్నారు. భారీ గుట్టలపై ఉన్న పచ్చని వృక్షాలను తొలగిస్తూ గ్రావెలను తవ్వకాలు జరు పు తుంటే వేసవికాలం వేడి ఎక్కువ బయ టకు వస్తుంటే ఆ ప్రాంతాల్లో నివ సిస్తున్న ప్రజలు వయోవృద్ధులు వేడి తాపాని తట్టు కోలేక ఇండ్లలో ఉండలేక బయటకు రాలేక ఉక్కపాతతో ఇళ్లలోనే ఉక్కిరి బిక్కి రి ఊపిరాడక ఇబ్బందులు పడుతు న్నా రని ఆందోళన చెందు జతున్నారు.ప్రకృతి వరించిన గుట్టలపై పచ్చని చెట్లును తొల గిస్తుంటే వర్షాలు రాక పంటలు పండగ రైతన్నలు

ఉక్కిరి బిక్కిరౌవు తున్నారు. ప్రభుత్వ భూములలో సంబ ంధిత శాఖల ప్రభుత్వ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తోలు కాలు జరుపుతుంటే అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరించడంపై పలు ఆరో పణలు వ్యక్తమౌవుతున్నాయి.

గ్రావెల్ తవ్వకాలపై చర్ల తాసిల్దార్ వివరణ

చర్ల మండలం తేగడ పంచాయతీ పరిధి లోని జంగాలపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి గుట్టపై గ్రావెల్ తవ్వకాలకు అను మతులు ఇచ్చారని చర్ల మండల తాసి ల్దార్ శ్రీనివాసును పాత్రికేయులు వివరణ కోరగా నేను ఎవరికీ ఎటువంటి అనుమ తులు ఇవ్వలేదని అను మతులు లేకుం డా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రావె ల్ తవ్వకాలు జరుపుతున్నారనే నాకు అందిన సమాచారం మేరకు ఆర్ ఐ ని తనిఖీలకు పంపించాను.నేను కూడా గ్రావె ల్ తవ్వకాలు జరుపుతున్న ప్రాంతా నికి వెళ్లే నని ఆ ప్రాంతంలో ఎటువంటి వాహ నాలు లేవని,జెసిపి ఒకటే ఉందని పాత్రికే యులకు తెలిపారు.అనుమతులు లేకుం డా గ్రావెల్ తవ్వకాలు జరుపున్నారనే సమాచారం వచ్చిందని జంగాలపల్లి గ్రామ సమీప గుట్టపై జెసిపి ఉందని గ్రావె ల్ తవ్వకాలపై దృష్టి పెట్టమని పోలీస్ సిబ దృష్టికి తీసుకువెళ్లాలని తాసిల్దార్ తెలిపారు.ప్రభుత్వ శాఖల అధికారుల నుండి అనుమతులు లేకుండా గ్రావెల్, మట్టి తవ్వకాలు జరిగితే చర్యలు తప్ప వని తాసిల్దార్ హెచ్చరించారు.

అదుపుతప్పిన లారీ బీభత్సం

ఆటో, తోపుడు బండిని ఢీకొట్టిన లారీ

ఐడియల్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిట్యాల మే 03 (ప్రజాదర్బార్)

చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డులో అదుపుతప్పిన లారీ బీభత్సం సృష్టించింది. మహారాష్ట్రకు చెందిన %వీన 38 శ% 9707 నెంబర్ గల లారీ భువనగిరి వైపు వెళ్తూ మార్కెట్ యార్డ్ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న TS06 UE 0307 నంబర్ గల ట్రాలీ ఆటో, తోపుడు బండి ని ఢీకొట్టి వేగంగా వెళ్తుండగా స్థానికులు లారీని వెంబడించి ఐడియల్ ఫ్యాక్టరీ వద్ద ఆపి పోలీసులకు సమాచారం అందించడంతో లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ని అదుపులోకి తీసుకుని విచారించగా ద్విచక్ర వాహనాన్ని తప్పించబోవడంతో ప్రమాదం జరిగిందని ఒప్పుకున్నట్లు

సమాచారం.లారీలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు ఉండగా ఒకరు పారిపోగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. లారీ తమ జీవనోపాదిని ఢీ కొట్టిందని ఆటో, తోపుడు బండి యజమానులు వాపోతున్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి

దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

అల్వాల్ మే 3, (ప్రజాదర్బార్)

అల్వాల్ పట్టణ పరిధి, సాయి సూర్య ఎన్క్లేవ్ ఫేస్ 2, మురళీకృష్ణ కాలనీలో (ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు లప్పం గోదాం సమీపంలో) ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి సాయి సూర్య ఎంక్లేవ్ ఫేస్ 2, మురళీకృష్ణ కాలనీలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంకురార్పణ కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీ ఆదివారం నుంచి 8వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినామని తెలిపారు. ఆదివారం 4వ తేదీ, గణపతి పూజ, వైదిక పుణ్యాహ వచనం, శత చండీయాగం ప్రారంభం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 5వ తేదీ సోమవారం జలాధివాస ఉత్తపన, ప్రాతకాల పూజ, విగ్రహ శోభాయాత్ర, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. 6వ తేదీ మంగళవారం దాన్యాదివాస ఉత్తపన ప్రాతకాల పూజ, స్థాపిత దేవత మూలమంత్ర ఆహ్వానములు, చండీ హోమములు తదితర కార్యక్రమాలు జరుగుతాయని, 7వ తేదీ బుధవారం నిత్య బలి ప్రధానం, విగ్రహాలకు అభిషేకం వాసవి మాత జయంతోత్సవంలో జరుగునని, 8వ తేదీ గురువారం శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీమత్ పరమాంస పరివ్రాజకాచార్య, అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి వారి దివ్య కరకమలములచే స్థిర యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం, ప్రధాన కాలష పూజ, మహా పూర్ణహుతి, మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమాలకు ప్రముఖులు హాజరవుతారని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై భగవంతుని దర్శించుకుని, ఇట్టి పుణ్య కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వడగళ్లతో పంట నష్టపోయిన

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి

సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహరెడ్డి

కడ్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి మే03 : వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, చరికొండ మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ రైతులు వీరయ్య,బిక్షపతి,నర్సింహ,యాదయ్య,బాల య్య,కృష్ణయ్య నాయకులు నర్సింహ, జంగయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు

పైలెట్ మండలం మూసాపేటలో రెవెన్యూ సదస్సులు

రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశమైన కలెక్టర్

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఒక పైలట్ మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల ఐదు నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించిన మేరకు జిల్లాలోని మూసాపేట్ మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మూసాపేట మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వాణపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు తహసిల్దార్ ల ఆధ్వర్యంలో 2 రెవెన్యూ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క టీం లో ఏడుగురు రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు. ప్రతిరోజు రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు ఎదుర్కొనే భూ సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం కానీ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మూసాపేట పైలెట్ మండలంలో ఈనెల 5వ తేదీన ఉదయం 10:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు చక్రాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, తునికిని పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈనెల ఆరవ తేదీన 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జానంపేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, వేముల గ్రామంలో రైతు వేదిక వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయన్నారు. అలాగే ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోల్కంపల్లి గ్రామంలో రైతు వేదికలో, సంకల్మది గ్రామంలో రైతు వేదికలో సదస్సులు నిర్వహించబడతాయి. ఈనెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నందిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. అలాగే ఈ నెల 9 వ తేదీన 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నిజాలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, దాసరపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కనకాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, సరిహద్దు సమస్యలు, పార్ట్ బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు, అక్క లేకుండా ప్రభుత్వ భూములు కబ్జా కలిగిన వివరాల సేకరణ తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో ప్రభుత్వమే నిర్ణీత నమూనాలో అచ్చు వేయబడిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని, రైతులు దరఖాస్తులను నింపి సంబంధిత ధ్రువపత్రాలు జతపరచి రెవెన్యూ సదస్సులలో అధికారులకు అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులకు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కారం చేయాలో జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

రైతులు మూసాపేట్ పైలెట్ మండలంలో అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అందజేసి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.

సమాచార హక్కురక్షణ చట్టం

మండల ప్రధాన కార్యదర్శిగా ఉప్మా రావు

హుజూర్‌నగర్ మే 3 ప్రజా దర్బార్

సమాచార హక్కు రక్షణ చట్టం మేళ్లచెరువు ప్రధాన కార్యదర్శిగా రెళ్ల ఉప్మా రావు ను ఎన్నిక చేయడం జరిగింది, ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ. అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అక్నాపూర్ గ్రామంలో

5,7న యక్షగాన ప్రదర్శన

నవాబుపేట ప్రజా ధర్బార్ (ఏప్రిల్ 03) న్యూస్ :

కనుమరుగు అవుతున్న జానపద కళల్లో యక్షగానాలు ఒకటి. మానవ సంబంధాలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రతిబింబింపజేసేవి యక్షగనాలు. అలాంటి యక్షగానమే దక్షయజ్ఞం (వీరభద్ర విజయం) కీ "శే తలారి చంద్రయ్య పంతులు గారి ఆశీస్సులతో మళ్ళీ ఇప్పుడు అక్నాపూర్ గ్రామంలో 25 సంవత్సరాల తర్వాత పురుడు పోసుకుంది. అడుగంటి పోతున్న జానపద కళలను వెలికి తీసి సజీవంగా నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా నవాబుపేట్ మండలము అక్నాపూర్ గ్రామంలోని కళాకారులు గత నెల రోజుల నుంచి దక్షయజ్ఞం అనే యక్షగానాన్ని సాధన చేసి ఈ నెల 5,7 తేదీలలో ప్రదర్శించబోతున్నారు. గజాసురుడు ఇంద్రునిపై దండెత్తి ఓడించి స్వర్గాధిపత్యం వహించిన తర్వాత ఇంద్రుడు గత్యంతరం లేక బ్రహ్మ విష్ణువులను సంప్రదిస్తాడు వారు గజాసురుని సంహరించేవాడు ఆ పరమశివుడు ఒక్కడే అని ముగ్గురు కలిసి శివుడి దగ్గరికి

కైలాసం వెళ్లి విషయం వివరిస్తారు. శివుడు గజాసురుని సంహరించడం తదుపరి దక్షుడు యజ్ఞం చేయడం యజ్ఞానికి శివున్ని ఆహ్వానించడం కోసం కైలాసం వెళ్లి పిలవడం అదే సమయంలో శివుడు ప్రమథ గణంబులచేత కొలువుతీరి ఉండడం దక్షునకు స్వాగతం పలకడానికి శివునికి కుదరక పోవడం చేత ఆగ్రహించిన దక్షుడు నిరీశ్వర యాగానికి సిద్ధపడతాడు. ఇది తెలిసిన పార్వతి శివుడు వద్దని చెప్పినా వినకుండా దక్షుడి యజ్ఞానికి వెళుతుంది. ఆ యజ్ఞంలో దక్షుడు పార్వతిని అవమానించడం ఆమె అవమానాన్ని తట్టుకోలేక అగ్నిలో దూకి చనిపోవడం ఇది తెలిసిన శివుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుణ్ణి సంహరించడానికి పంపించడం ఇతివృత్తంగా యక్షగానం కథ కొనసాగుతుంది. ఇలాంటి యక్షగానాలకు ప్రజలు ఎప్పుడు బ్రహ్మరథం పడతారని ఆదరిస్తారని కళాకారులు సంతోషంతో విషయాన్ని వెలిబుచ్చడం జరిగింది. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అందరూ రాగలరని అన్నారు.

పేదలకు భరోసా

ముఖ్యమంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే కశి రెడ్డి నారాయణ రెడ్డి

వెల్దండ: మే 3(ప్రజాదర్బార్)

ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు భరోసాగా నిపిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండ గ్రామపంచాయతీ కీ చెందిన వాడ్యావత్ సుక్లి కు మంజూరు చేసిన 16500 వేల రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నారాయణ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బ తండ శ్రీను సురేందర్ రెడ్డి జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

ములుగు, మే 03(ప్రజాదర్బార్):
ములుగు మండలం ప్రేమ్ నగర్ గ్రామానికి చెందిన నద్దునూరి సుదర్శన్ సువర్ణ ల కుమార్తె చిరంజీవి తేజస్విని కి నూతన వస్త్ర పుష్పాలంకరణ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ల సూచనలతో చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓంప్రకాష్ , ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్ ,గుగ్గిళ్ళ సృజన్ తదితరులు.పాల్గొన్నారు.

అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ మే 03 (ప్రజాదర్బార్)
నీట్ ప్రవేశ పరీక్ష కు హాజరయ్య అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ తెలిపారు. శనివారం ఆమె నల్గొండ

జిల్లా కేంద్రం,అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలను, బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు.కాగా నీట్ అండర్ గ్రాడ్యుయేట్ -2025 ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా,7 కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4 పరీక్ష కేంద్రాలు, ఎన్జీ కళాశాలలో ఒకటి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఒకటి, కేంద్రీయ విద్యాలయలో మరొక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.మొత్తం 2087 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను ఆమె తనిఖి చేయడమే కాక పరీక్ష కేంద్రాల సూపరింటిండెంట్లు, నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులకు మరోసారి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 11 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రం ప్రధాన గేట్లను మూసివేయడం జరుగుతుందని పునరుద్ధరించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు అన్నింటిని మరోసారి పరిశీలించుకోవాలని ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ,తదితర అన్నింటిని పునః పరిశీలించాలని తెలిపారు. కలెక్ట్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి ,నీట్ నోడల్ ఆఫీసర్,కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,తదితరులు ఉన్నారు.

జనగణనతో పాటు కులగణన చరిత్రాత్మకం

చేవెళ్ల/మొయినాబాద్,మే03(ప్రజాదర్బార్) :
దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో ని ప్రధాన చౌరస్తాలో శనివారం సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి తోక అంజన్ కుమార్ గౌడ్,స్థానిక నాయకులతో కలిసి ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు లబ్ధి చేకూరెందుకు కులగణన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.కులగణనపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం దేశంలో జనగణనతో పాటు కులగణన సైతం ముఖ్యమైనదని బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్,జిల్లా ఓబీసీ సంజయ్ గనేటి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ,చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి,సీనియర్ నాయకులు డాక్టర్.మల్గారి వైభవ్ రెడ్డి,జి.శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి హాయంలో అభివృద్ధి శూన్యం

తొర్రూరులో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను మరోచోటకు తరలించిన ఎర్రబెల్లి
అభివృద్ధిని చూసి ఓర్వలేని
బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
(కొమ్మనబోయిన యాకయ్య) తొర్రూరు మే 03 (ప్రజాదర్బార్):
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాయాంలో అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను మరోచోటకు తరలించిన దగాకోరు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని, అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ విమర్శించారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి సోమరాజ శేఖర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పట్టణంలోని ఖమ్మం వరంగల్ హైవే రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీ భవనం, జూనియర్ సివిల్ కోర్టు, బాలికల గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి తొర్రూరు పట్టణంలో ఏ ఒక్క ప్రభుత్వ భవనాలను నిర్మించలేదని, అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి వదిలేసారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం చేపట్టిన కులగణనతోనే ప్రజల జీవితాల్లో మార్పు

అధికశాతం ఉన్న బీసీలకు పూర్తి న్యాయం
జనసేన నాయకుడు : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వ తీసుకున్న చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కులగణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగని ఆయన అన్నారు. చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిందని అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదన్నారు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లతో సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడిందని 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం.కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరమని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడుతూ అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైందని తెలిపారు. 2010లో యుపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయకపోగా వారు పారదర్శకత లేకుండా వ్యవహరించారని ఎద్దేవా చేసారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉందని, వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందిస్తూ సామాజిక న్యాయం కల్పించాలని సూచించారు. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదని, ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తూ, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుందని అన్ని రాజకీయ పార్టీలు సుస్థిర భారతదేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు.

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

- డి ఎం హెచ్ ఓ డా గోపాల రావు - ఆరోగ్య సేవలపై జూమ్ మీటింగ్

ములుగు, మే 03(ప్రజాదర్బార్):
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న మిడిల్ హెల్త్ ప్రొవైడర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందించే సేవలలో గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల సేవలు, కిషోర్ బాలికల సేవలు, కుటుంబ నియంత్రణ, సంక్రమిక వ్యాధులు, అసంక్రమిక వ్యాధులు మైనర్ ఎలిమెంట్స్ సేవలు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో సేవలు పెంచాలని, అదేవిధంగా హెల్త్ -మేలా కార్యక్రమంలో గ్రామాలలో హెల్త్- క్యాంపులు నిర్వహించి, ఎండాకాలంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు ,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ,లేనియెడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని జూమ్ మీటింగ్లో డాక్టర్. గోపాలరావు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ -లైన్ లిస్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రాంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, సూపర్వైజర్స్తో, కోఆర్డినేట్ చేసుకొని, జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా, పిల్లలకు టీకాలు వేసిన తర్వాత వాటి వివరాలను శిశు ఆరోగ్యం పోర్టల్లో ఎంటర్ చేయాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. అదేవిధంగా తల్లీ ఆరోగ్యం పోషకాహార కార్యక్రమము, జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100% చేయాలని, లక్ష్యాలు సాధించని సిబ్బందిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. పవన్ కుమార్ డెమో. సంపత్, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంక రెడ్డి, డిడిఎం ప్రవీణ్, నిఖిల్ వైద్య. సిబ్బంది పాల్గొన్నారు.

నేరలపైన నిఘాలో రక్షణ పరిరక్షణకు

సిసి కెమెరాలు ఎంతో అవసరం

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 03 (ప్రజా దర్బార్)
పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి గ్రామంలో నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా, నేడు (శనివారం) సాయంత్రం సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని వనపర్తి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ పేర్కొన్నారు. శనివారం అమ్మపల్లె గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అమ్మ పల్లి సీసీ కెమెరాల ప్రధాత జగదీశ్వర్ రెడ్డిని, జి. సత్యారెడ్డిని ఎస్పి రావుల గిరిధర్ శాలువాతో సన్మానించడం జరిగింది. గ్రామంలో మొత్తం పది సీసీ కెమెరాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. గ్రామంలో దుకాణాల్లో వాణిజ్య సముదాయల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వంద మంది పోలీసులు చేసే పని ఒక్క సీసీ కెమెరా పనిచేస్తుంది అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దుకాణాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని అన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా దుకాణదారులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నేరాల కట్టడికి పెద్దమందడి మండల పరిధిలో, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, ఎస్ఐ శివకుమార్ ను ఆ దిశగా ఏర్పాట్లు చేయవలసిందిగా ఎస్పీ కోరారు. ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు, వ్యాపారులకు సీసీ కెమెరాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు. ప్రజలు ఎటువంటి ఆపదలో ఉన్న తక్షణమే 100కు ఫోన్ చేస్తే, వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటారని అయన తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజల ప్రపంచంగా ఉండాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పెద్దమందడి వేసే ఈ.శివకుమార్ మాట్లాడుతూ.. పెద్దమందడి మండల పరిధిలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు, శాంతిభద్రతల విషయంలో ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని, అలాగే అసాంఘిక కార్యక్రమాలను ప్రేరేపించే వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అలాంటి వారిపై తక్షణమే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.రావుల గిరిధర్, జగదీశ్వర్ రెడ్డి, సత్యరెడ్డి,శరత్ రెడ్డి, విట్ట శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి. వెంకటేశ్వర్లు, కొత్తకోట సీఐ. రాంబాబు, పిఎస్ఐ త్యాదివ్య, గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ బోయిని రమేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రాంబాబు, అమ్మపల్లి అర్జున్, అమ్మపల్లె బాలు,తదితరులు పాలుగోన్నారు.

మధిర పట్టణ ప్రజల చిరకాల వాంఛ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు
మిర్యాల వెంకటరమణ గుప్తా

మధిర ఎప్రిల్ 02. ప్రజా దర్బార్ ప్రతినిధి
మధిర చరిత్రలో లిఖించదగిన పండుగ రోజు 130 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమైన వేళ మధిర పట్టణ ప్రజలకు ప్రత్యేకమైన పండగ రోజు మధిర ప్రాంతానికి రాష్ట్రంలోనే ఎంతో పేరుంది స్వాతంత్ర సమరయోధులకు, కళాకారులకు, విద్యావంతులకు పుట్టినిల్లు అయిన మధిర అభివృద్ధికి ఆమడ దూరంలోనే నిలిచిపోయింది అలాంటి మధిర పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో తీసుకు పోవడానికి కంకణం కట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన లిమల్లు భట్టి విక్రమార్కలి గారు స్వీయ పర్యవేక్షణలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మధిర పట్టణ ప్రజలకు పండుగ వాతావరణం నెలకొన్నది రేపు ఆదివారం మధిర పట్టణంలో పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని వీధి, వీధి మామిడి తోరణాలు లైట్లతో అలంకరించాలని మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ తరపున తెలియజేయడం జరుగుతుంది.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com